Regd. No. H. 18.    విడిప్రతి 30 పైసలు    శుక్రవారం 7-1-72

6-1-72 గురువారం నుండి
నెల్లూరు శ్రీ వినాయకలో
సికింద్రాబాద్
సి. ఐ. డి.
యం. జి. ఆర్, నంబియార్, అశోకన్, నగేష్, వాణిశ్రీ, జ్యోతిలక్ష్మి మొదలగు వారు నటించిన తెలుగు చిత్రం.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 44    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 1

7-1-72 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
KILL THEM ALL AND COME BACK ALONE
కదిలితే తంతాడు
మెదిలితే చంపుతాడు
(కలర్)
జాంగోవంటి చిత్రములను మించిన చిత్రం. ప్రతివారు చూడవలసినది.

## నెల్లూరుజిల్లా అభ్యర్థులు- రఘునాథరెడ్డి ప్రమేయం?

పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్నట్టు, జిల్లాలో తలెత్తినటువంటి రెండు జిల్లాకాంగ్రెస్ సంఘాలపోరను రాష్ట్రకాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ తీర్చింది. జిల్లాలలో కూడా అడ్‌హాక్ సంఘ నియామకం జరగుతుందట. రాష్ట్ర స్థాయిలో తాత్కాలిక సంఘం ఏర్పడి నప్పుడు, జిల్లాల్లో పాత జిల్లాకాంగ్రెస్ సంఘాలు వుండడం అసంగతం. జిల్లాలో కూడా తాత్కాలిక సంఘాలే సముచితం. మక్కెల్లడిగితే ఈ హెడ్‌హాక్ సంఘాల పార్టీకూడా అనవసరం. ఈ తతంగమంతటిబదులు అభ్యర్థులను రాష్ట్రనాయకులో, దేశనాయకులో నేరుగా నామినేట్ చేసివేస్తే చిక్కు తీరుతుంది. ఆ విధంగా చేశారేమని ఈనాడు అడిగేవాడు, అడగ గలిగినవాడు ఎవ్వడూలేడు. ఈ డొంక తిరుగుడు వ్యవహారం ఎందుకోమరి!

నెల్లూరు జిల్లాకాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం



ప్రత్యక్ష రాజకీయాలలో క్రొత్తగా ప్రవేశం!

21 సభ్యులతో కాబోలు ఏర్పాటు చేయబడు తుందట. సభ్యులసంఖ్య ఎక్కువకాబట్టి అన్ని గ్రూపులకు ప్రాతినిధ్యం వుండవచ్చు.

* * *

ఎలక్షన్ సంతనాలు, కార్యకలాపాలు నెల్లూరులో ఏమీలేవు. ముఖ్యమంత్రిమొదలు తదితర నాయకులందరూ హైదరాబాదు, మద్రాసు వగైరా చోట్ల పరిభ్రమిస్తూ వున్నారు. సెలక్షనే ఎలక్షను అనేనమ్మకం దృఢపడిపోయింది కాబట్టి, అభ్యర్థులు కావలనుకున్నవారు జిల్లాను, జనాన్నివదిలి బయటనే కాలం వెళ్ళబుచ్చుతున్నారు. ఇప్పుడు నెల్లూరులో ఒక్క పిట్టలేదు; అందరూ హైదరాబాదు చలో!

ఈ వారంలో నెల్లూరు జిల్లాకు సంబంధించి చెప్పదగిన ఎలక్షన్ విశేషం ఒకటుంది. కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నెల్లూరు జిల్లావాడే అయినా; జిల్లాతోకాని, జిల్లా రాజకీయాలతోకాని ఇంతవరకు ప్రత్యక్ష సంబంధంవుండేది కాదు. ఆయన మంత్రిత్వానికి నెల్లూరు పునాదికాదు. జిల్లా రాజకీయాల్లో ఆయన అనంచారిని అభిమానించేవాడు; అందువల్ల

—కొరవ 6 పేజీలో

ఒంగోలు ఎలక్షన్‌చిత్రం

## కందుకూరులోనాయుడు- డివి వాళ్ళ సర్దుబాటు?

ఒంగోలు జిల్లాది ప్రత్యేకమైన పరిస్థితి. మూడు జిల్లాలకు చెందిన మూడు ముక్కలతో ఏర్పడినజిల్లా ఇది. అతుకు అతుకు అట్లనేవుంది; ఆ భేదం అన్నివిషయాల్లో అట్లనేగోచరమౌతున్నది తామంతాఒకజిల్లావారమనే భావం ఆ జిల్లావాసుల్లో ఇంకా పూర్తిగా కలగలేదు. ఆ సమైక్యత సహజంగాలేదు, ఇంకా కృత్రిమంగానే వుంది. పైగా తాము పూర్వం ఏ విధంగా వెనుకబడివున్నామో, కొత్తజిల్లాలోకూడా ఆ విధంగానే వెనుకబడివున్నామనే అసంతృప్తి వారిలో పూర్తిగావుంది. ముఖ్యంగా కందుకూరు డివిజనువాళ్ళను ఎవర్ని కదిలించినా వారిలో ఎంత అసంతృప్తివుందో తెలుస్తుంది. ఈదృష్ట్యా ఇప్పుడు ప్రస్తుతం, ఒంగోలు ఎలక్షన్‌చిత్రం ఒకసారిచూద్దాము.

ఒంగోలు జిల్లాకు ఏక నాయకత్వం లేదు; మూడు ప్రాంతాలకు మూడు నాయకులు; అసంఖ్యాకులైన ఉపనాయకులు వున్నారు. కందుకూరుకు మంత్రి శ్రీ చెంచురామానాయుడు, ఒంగోలుకు మాజీమంత్రి శ్రీ రొండా నారపరెడ్డి, మార్కాపూరు ప్రాంతానికి శ్రీ పిడతల రంగారెడ్డి నాయకులనుకోవాలి. బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంవుండి, నారపరెడ్డిగారు మంత్రిగా వుండివుంటే, ఆయన పలుకుబడి ప్రభావం జిల్లా అంతటిమీద వుండివుండేది. కాని ఆయన ఇప్పుడు మంత్రికాదు. చెంచురామానాయుడుగారు మంత్రి. అందువల్ల సహజంగా ఆయన పలుకుబడి పెరగాలి. పెరిగిందనే చెప్పాలి. ఎందువల్లంటే నారపరెడ్డిగారికి సన్నిహితుడుగా వుంటుండిన జి. ప. చేర్మన్ శ్రీ డి. వి. రఘునాథరెడ్డి

—కొరవ 7 పేజీలో


సంక్రాంతికి    సరదాగా

బోంబే డైయింగ్ షో రూమ్

విజిట్ చేయండి

M. సూర్యనారాయణ & కం.,
నెల్లూరు.

## ఢాకా చరిత్రాత్మక ఘట్టం



అజేయులైన భారత వీర సైనికుల ధాటికి తట్టుకుని నిలబడలేక, తలలువాల్చి దాసోహమన్న పాకిస్థాన్ సైనికులు బాంగ్లాదేశ్ చరిత్రలో యీఘట్టం సువర్ణాక్షరాలతో లిఖించబడ్తుంది.

# చైనా, అమెరికాలను మేల్కొల్పడం ఐరాస కొత్తకార్యదర్శి కర్తవ్యం-

బాంగ్లాదేశ్ నుండి వచ్చే వార్తలు కొన్ని చెవిన బడుతూ వుంటే అవి హృదయ విదారకంగా వుంటున్నవి. మనిషిలో ఇంతటి క్రౌర్యం దాగి వుంటుందా?

చరిత్రలో మనకు తెలిసిన ఘట్టం దీనికి తులతూగేది ఒకటి లేకపోలేదు. క్రయిస్తవ ప్రపంచంలో యూదులను హింసించడం మన మెరుగుదుము. క్రమేపీ అది నశించి సర్వమానవ సమానత్వం వస్తుందని ఆశించినాము. కాని హిట్లర్ అవతరణతో కథ అడ్డం తిరిగింది.

హిట్లరుకు శత్రువు లెవరు? జర్మనీని ఓడించినవారు. అట్టి వారితో రాజీలేని పోరాటాన్ని సాగించి, కైజర్ చక్రవర్తి ఎక్కడ విఫలమైనాడో అక్కడ హిట్లర్ చక్రవర్తి సాఫల్యం పొందుతాడనే భావంతో జర్మనులంతా హిట్లరుకు జేజేలు గొట్టినారు. జర్మనీలో వున్న యూదులు జర్మనులందరి వలెనే ఆ పంథానవలంబించేవారు. కొందరు జర్మనులకు హిట్లరు మార్గం రుచించకపోతే, అట్టి రుచించని వారిలో కొందరు యూదు లుండవచ్చును. అంతేగాని ప్రత్యేకంగా జర్మనులందరి 'పునర్జన్మ'నగానీ, హిట్లర్ పథకాన్నిగానీ యూదులు ఎన్నడూ విరోధించలేదు.



ఐతే వెర్రి వేయి విధాలు గనకనూ, హిట్లర్ వెర్రికి ఏదో ఒక సాకు అభూత కల్పన, తన దేశం దిగజారిపోవడానికి కొన్ని ప్రబల కారణంగా చూపించే అంశం రావలసివచ్చే సరికి 'యూదుల కుట్ర' అనేది పాకానికి వచ్చింది. జర్మనీ వెలుపల సామ్రాజ్యవాదులు, జర్మనీ లోపల యూదులు జర్మనీకి విరోధులైనారు.

అంతట యూదులను చిత్రవధ చేశారు. సోషలిస్టు దృక్పథం గలవారిని, ప్రజాస్వామిక భావకులను, వితండం వద్దని పలికిన వారి నందర్నీ హింసించారు. కమ్యూనిస్టులను నరికేశారు.

యూదులను అతిఘోరంగా వధించిన హిట్లర్ చర్యనే కడకు ఇజ్రాయిల్ రాజ్య సృష్టికి కారణమైనది. ఎందుకా విధంగా యూదులపై హిట్లర్ కత్తిగట్టెను? అంతమంది ప్రజలు - యూదులంతా - హిట్లర్ పథకానికి, జర్మనీ పునరుద్ధరణకూ ఆటంకం కలిగించలేదే అంటే వినే వాడెవడు? ఆ దుర్మార్గునికి, కిరాతకుడికి, వెర్రివాడికి ఒక కారణం కావలసివచ్చింది. అందుకై యూదుల కుట్ర అనేది కలిసి వచ్చింది!

బాంగ్లాదేశ్‌లో జరిగింది మరీ ఘోరం. ప్రత్యేక ముస్లిం రాజ్యం కావలెనని కోరుకుని వచ్చినవారే తూర్పు బెంగాలీ ముసల్మానులు. పశ్చిమపాక్ భాగాన వున్న వారూ, పాలించే వారూ ముసల్మానులే! పరమతి పెత్తందార్లు పరమతి ప్రజలను పీడిస్తూ తూర్పు వారిని అణచివేశారని అందరికీ తెలిసిన విషయమే. తుపాను వచ్చి తూర్పున బాధపడుతుంటే పశ్చిమ పెత్తందార్లు లక్ష్యపెట్టలేదు. తూర్పున ప్రజల హృదయాలలో భగ్గుమండింది. ఆతర్వాత ఎన్నికలు వస్తే అది పరమతి పెత్తందార్ల పాలిటి పెద్ద తుపాన్‌గా మారింది. ఆ సంక్షోభం ఫలితాన్ని లోకమెరిగినది. ఇటువంటి ఘటనలు సహజమైన పరిణామాలే మన లోకంలో!

కాని పరమతివారు, ముఖ్యంగా పెత్తందార్లు సైనికులు తూర్పు వారిని, ముసల్మానులను, విపరీతమైన క్రౌర్యానికి గురిచేసిన కారణం? హిట్లర్ వెర్రి వంటిదే పాక్ పాలక వర్గాన్ని ఆవేశించింది. దానితో కిరాతకం చెలరేగింది.

ఈ వైయక్తిక శతాబ్దంలో కొందరు మానవులీవిధంగా ప్రవర్తించ గలిగినారంటే, ప్రపంచంలో ఇంకా ఇటువంటి వారెందరున్నారో అనగా, మన ప్రపంచం నాగరకమనిపించుకోడానికి ఈ లెక్కన ఒక శతాబ్దమైనా కనీసం పడుతుందేమో?

• • •

పాక్ వెర్రి కాశ్మీరంతో ఆరంభమై బాంగ్లాదేశ్‌తో అంతరించి పోయింది. షేక్ అబ్దుల్లా మన కెదురు తిరిగినప్పుడు, పాకిస్తాన్‌లో పండగ చేసుకున్నారు. కొన్నాళ్ళకది ఎండగ బపోయింది! ఆతర్వాత ఎన్ని ప్రయత్నాలు చేసినా కాశ్మీరం పాక్ వైపుకు

—తరువాత 8 పేజీలో

PHILIPS

త్వరపడుడు!


సంక్రాంతికి

మా శుభాకాంక్షలు

ఉచితము లెదరుకేసు ఉచితము

MODEL No. 15 RL 311

ప్రిన్సు డిలక్సు II
రెండు బ్యాండ్లు
సర్వప్రపంచ శ్రవణతగల సెట్టు
అన్ని స్టేషన్సు వినగలరు.
రూ. 210 లు
పన్నులధికము.



ఈ ఫిలిప్సు రెండుబ్యాండ్ల ట్రాన్సిస్టరును
1-1-72 తేదినుండి 15-1-72 లోగా కొన్నవారికి
లెదరుకేసు ఉచితముగా యివ్వబడును.

సాయినాథ్ అండ్ కో.,
ట్రంకురోడ్డు (ఫోను: 78) నెల్లూరు.

అభ్యర్థులలో అన్ని తరగతులవారికి ప్రాతినిధ్యం!

# హైకమాండ్ కొత్త ఎత్తుగడ!

షెభాష్! భారత మార్క్సిస్టు పార్టీ! షెభాష్!

ఇంతకుముందోసారి ఈ పార్టీ పాక్-బాంగ్లాదేశ్ వివాదంలో కిరాతకుల చర్యను నిరసించకపోగా వారిపైపై మొగ్గి చైనా పలికినందుకు తన ఆమోదింపును కిక్కురుమనకుండా వెల్లడించిన సంగతి పాఠకు లెరుగుదురు. కాని చైనావైఖరి సవరణకాలేదు. కాగా మరింత అధ్వాన్నమైనది. అందుకనే "చరిత్రలో ఎరగనంత క్రూరంగా ఘోరాలుచేసి పది లక్షలమందిని బాంగ్లాదేశ్‌లో చంపివేసిన మిలిటరీవేత్తల చర్యను కానట్టుగా నటించిన" చైనా వైఖరిని మళ్ళీ ఆ పార్టీ ఖండించింది. బాంగ్లాదేశ్ ప్రజలు విమోచన సమరం సాగిస్తూ వుండగా దానిని లక్ష్యంచేయక, ఆ పుద్య

**వారం వార్తలు**

మాన్ని విడిపోయేటంతగా, చైనా చిత్రించడం హాస్యాస్పదమని ఆ పార్టీ తెలియచేసింది.

ఆ తర్వాత ఆ పార్టీ ఒక ముక్కన్నది. అది సమంజసం కాదు. ఈ సంగతి ఆ పార్టీకి బోధపడడానికి మరికొంతకాలం పడుతుందేమో? టిబెట్‌లో ప్రజలను దోచుకునే బూజుపట్టిన లామా అనే రాజ-పురోహిత్ పద్ధతిపై జరిగిన తిరుగుబాటు రావలసివుండగా, లామాలు ముదుగాతే

—తరువాత 10 పేజీలో

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, ఒళ్ళునొప్పులు—వీటిని తక్షణం తగ్గించుకోండి. 75 సంవత్సరాలపైగా అమృతాంజనం ఇంటింటి దివ్య ఔషధం. అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను వచ్చిన, త్వరగా తగ్గిస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్

# శ్రీ అల్లా రెడ్డి శ్యామసుందరరెడ్డి విదేశయాత్ర
## హోటల్ సవేరా డైరెక్టరు, ప్రఖ్యాత మైకామైనరు, ఎక్స్‌పోర్టరు

శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డిగారు 2 తేది విదేశపర్యటనకు బయలుదేరిపోయారు. మద్రాసు మీనంబాకంవిమానాశ్రయంలో శ్రీ శ్యామసుందర రెడ్డికి మైకామైనర్లు, ఎక్స్‌పోర్టర్లు, పారిశ్రామిక వేత్తలు, అశేష బంధుమిత్రులు సౌహార్ద్ర పూర్వకంగా గొప్ప వీడ్కోలిచ్చారు.

శ్యామసుందరరెడ్డిగారు హ్యాంబర్గు, ప్యారిస్, లండన్ తదితర అనేక నగరాలను, దేశాలను సందర్శిస్తారు శ్యామసుందరరెడ్డిగారికి ఇది ప్రథమ విదేశయాత్ర. వీరు తమ పర్యటనలో మైకా వ్యాపారాభివృద్ధి అవకాశాలను, హోటల్ నిర్వహణలో అధునాతన పద్ధతులను పరిశీలించ గలరు శ్యామసుందరరెడ్డిగారి ఈ పర్యటన ఇటు తమ మైకా వ్యాపారానికి, అటు 'సవేరా' హోటల్ ఆధునీకరణకు అత్యంత దోహదకారి కాగలదని ఆశింపబడుతున్నది.

శ్రీ శ్యామసుందరరెడ్డి వ్యాపారధురీణుడు, సహృదయుడైన శ్రీ అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి గారి సోదరుడు బహుముఖ ప్రజ్ఞాశాలి. శ్రీ శ్యామసుందరరెడ్డి విఖ్యాత సీతారాం మైకా మైన్, వెంకటేశ్వర మైనింగు కంపెనీ భాగస్తులు. యూనివర్సల్ ఎంటర్‌ప్రయిజెస్ సంస్థ నిర్వాహకులు.

మద్రాసులో పాశ్చాత్య పద్ధతుల్లో నెలకొల్పబడి, అనతికాలంలో గొప్పహోటలుగా ప్రసిద్ధి వహించిన 'సవేరా' భాగస్తులు శ్రీ శ్యామసుందర రెడ్డి. 'సవేరా' ఇప్పుడు బ్రహ్మాండంగా విస్తరింపబడుతున్నది. పద్నాలుగు అంతస్తుల ఆకాశ హర్మ్యం నిర్మింపబడి-ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల మేళవింపుగా రూపొందింపబడే కృషి జరుగుతున్నది. ఆసియాలోని ఎత్తైన హోటళ్లలో 'సవేరా' మొదటిదిగా నిలుస్తుంది. మద్రాసు నగరంలో సరే ఇంతపెద్దహోటలు లేదు. అటువంటి విశిష్టమైన 'సవేరా'ను ప్రపంచంలోని ఉత్తమ హోటళ్లలో ఒకటిగా తీర్చిదిద్దాలని వీరి సంకల్పం. శ్యామసుందరరెడ్డిగారి విదేశపర్యటన ముఖ్యోద్దేశాలలో ప్రధానమైంది ఇది.

శ్యామసుందరరెడ్డిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి అనిచెప్పాము. మైకాగనులను పర్యవేక్షిస్తారు; మైకా ఎగుమతుల విషయం స్వయంగా చూస్తారు; 'సవేరా' అభివృద్ధిలో పాల్గొంటారు— ఇన్ని వ్యాపారవ్యాపకాలమధ్య వ్యవధిచేసుకొని తన వ్యవసాయాన్ని తానే అభ్యుదయకరంగా చేయించుకుంటారు.

ఇన్నిరంగాలలో, ఇంత ప్రతిభావంతంగా, ఇంతవిజయవంతంగా పనిజేసేవ్యక్తులు అరుదు; ఆఘనత శ్యామసుందరరెడ్డిదేనని చెప్పితీరాలి.



వ్యక్తిగతంగా శ్యామసుందరరెడ్డి సౌమ్యులు, సహృదయులు, గంభీరులు, అజాతశత్రువు.

**శుభాకాంక్షలతో**

**మిత్రులు — శ్రేయోభిలాషులు**


**OPENING ON 7—1—72**

**D C M**

APPROVED RETAIL SHOW ROOM

**TRUNK ROAD - NELLORE**

**OPENING ON 10—1—72**

**URVASI**

TEXTILES SHOW ROOM

&

**TATA TEXTILES**

APPROVED RETAIL SHOW ROOM

**TRUNK ROAD - NELLORE**


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)